


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 21 మే 2024




# బాధితులు వేదన ప్రసారం చేయడం తప్పెలా అవుతుంది?



* మీడియా ప్రతినిధులను భయపెట్టే చర్యలు సరికావు

శతఘ్నిన్యూస్: బాధితులెవరైనా, బాధించేది ఎవరైనా దాన్ని నిర్భయంగా ప్రజలకి తెలియచేయడం మీడియా బాధ్యత. వాక్ స్వాతంత్రపు హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛను అనుసరించి వార్తలను, జరుగుతున్న పరిణామాల్ని మీడియా సమాజానికి చేరవేస్తూ ఉంటుంది. విశాఖపట్నం బర్మా కాలనీలో శ్రీమతి సుంకర ధనలక్ష్మి కుటుంబంపై దాడి ఘటనలో బాధితులు చెప్పింది, వారు చేసిన ఆరోపణలను మీడియాలో ప్రసారం చేయడాన్ని నేరంగా పరిగణించడం అప్రజాస్వామికం. మీడియా సంస్థలు ఈనాడు, ఆంధ్రజ్యోతిపైనా, వాటి ప్రతినిధులపై కేసులు నమోదు చేయడం అసమంజసం. వైసీపీ ప్రభుత్వ పాలన మొదలైనప్పటి నుంచి రాష్ట్రంలో మీడియాకు రకరకాల రాజకీయ రంగు పులిమి, వర్గాలుగా విభజించారు. మీడియా నియంత్రణకు జీవో నంబరు 1 తీసుకువచ్చారు. బాధితులతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించినందుకు విశాఖ నార్త్ స్థానం కూటమి అభ్యర్థి శ్రీ విష్ణుకుమార్ రాజుపైనా కేసు నమోదు చేయడం చూస్తే – ఈ కేసులు పూర్తిగా రాజకీయ ప్రేరేపితం అనే అర్థం అవుతుంది. శ్రీమతి సుంకర ధనలక్ష్మి కుటుంబంపై దాడి చేసిన వారెవరో, దానికిగల కారణాలేమిటో పోలీసులు ప్రజల ముందుపెట్టాలి. ఎన్నికల అనంతరం జరిగిన హింసగా పరిగణించి ప్రత్యేక విచారణ చేయించాలి.




## శ్రీ ఎన్టీఆర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



శతఘ్ని న్యూస్: ప్రముఖ కథానాయకుడు శ్రీ ఎన్టీఆర్ గారికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆస్కార్ పురస్కారాలు అందుకున్న 'ఆర్.ఆర్.ఆర్.' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో సినీప్రియుల మెప్పు పొందారు. తనదైన అభినయం, నృత్యంతో ప్రేక్షకుల అభిమానాన్ని దక్కించుకున్న శ్రీ ఎన్టీఆర్ గారు మరిన్ని విజయాలు అందుకోవాలని, సంపూర్ణమైన సంతోషాన్ని పొందాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

## ఉద్దీబావి చెను కాలనీలో నెలకొన్న నీటి సమస్య పరిష్కరించండి



శతఘ్ని న్యూస్: నార్పల, మండల కేంద్రంలోని స్థానిక ఉద్దీబావి చెను కాలనీలో గత కొద్ది రోజుల నుండి కుళాయిలకు నీరు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్ సందులో ఒక్క చుక్క నీరు కూడా రావడం లేదని దీంతో దైనందిన కార్యక్రమాలు చేసుకోవడం కూడా ఇబ్బందికరంగా మారిందని నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పలువురు కాలనీవాసులు ఎంపీడీవో రాముడు ఈ.ఓ.ఆర్.డి శైలజా రాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సంబంధిత పంచాయతీ అధికారులతో తాను ఇప్పుడే మాట్లాడి సమస్య ఏమిటో కనుక్కొని కాలనీలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తానని ఎంపీడీవో కాలనీ వాసులకు తెలిపారు. గత నాలుగు ఐదు రోజుల నుండి కోటవీధి తో పాటు తదితర ప్రాంతాలలో కూడా నీటి ఎద్దడి నెలకొంది అని ఎంపీడీవో దృష్టికి పలువురు చేసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గంజికుంట రామకృష్ణ, రఘువీర, రాధాకృష్ణ, మణికంఠ, శ్రీనివాసులు, గౌస్, తిమ్మయ్య, పుల్లగూర శెట్టి, కొత్తమిద్దె నరసింహులు, టైలర్ విష్ణు, పెద్ద సంఖ్యలో పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మెగా అభిమానుల ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలానికి చెందిన జనసేన టీమ్ సభ్యులు సినీ హీరో నందమూరి తారక రామారావు(జూనియర్ ఎన్టీఆర్) పుట్టినరోజు సందర్భంగా మెగా అభిమానులు తరుపున జనసేన కుటుంబ సభ్యులు తరుపున ఎన్టీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆయన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని శివాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, కార్యదర్శి బాబ్బది పకీర్ నాయుడు, మత్స పుదరికం, హరీష్ గోపాల్ జనసైనికులు ప్రత్యేకపూజలు జరిపించారు.

## శ్రీ పల్లాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న గంటి హరీష్ మాధుర్



శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, మామిడికుదురు మండలం లూటుకుర్రు శ్రీ పల్లాలమ్మ అమ్మవారిని అమలాపురం పార్లమెంట్ టిడిపి–జనసేన–బిజెపి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ సోమవారం దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 21 మే 2024







## రైతులను నిండా ముంచిన జగన్: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: తమకు రైతు పక్షపాతం ఉందని చెప్పుకుంటూ వైసీపీ ప్రభుత్వం వారిని మోసం చేసిందని, చివరకు గద్దె దిగే సమయంలో కూడా మభ్యపెట్టే ప్రయత్నం చేశారని జనసేన సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రైతే రాజు అని చెప్పిన వైసీపీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా వారిని విస్మరించిందని ఆరోపంచారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా కుదేలు చేశారని ధ్వజమెత్తారు.'వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రైతులకు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయడం లేదని. రైతులు ఆత్మహత్య చేసుకున్నా, క్రాప్ హాలిడే ప్రకటించినా దానికి ఈ ప్రభుత్వ అసమర్థతే కారణమన్నారు. రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతు దగా కేంద్రాలను ఏర్పాటు చేశారని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పుడు రబీ పంటనష్టం గుర్తొచ్చిందని, అదీ ఈ నెల 24 లోగా పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. దుక్కులు దున్నించి, మళ్లీ విత్తనం వేసేందుకు సిద్ధం చేసిన పొలాల్లో వ్యవసాయాధికారులకు ఏ పంటనష్టం కనిపిస్తుందని ప్రశ్నించారు.తీవ్ర కరవు ఉందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే పంటనష్టం గణన జాప్యమవుతుందని తెలిసినా ప్రభుత్వం రైతులంటే లెక్కలేనితనంతో వ్యవహరించిందన్నారు. పోలింగ్ పూర్తయ్యేనాటికి పొలాలన్నీ ఖాళీగా ఉంటాయని తెలిసినా ఎంతమాత్రం పట్టించుకోలేదన్నారు. వాస్తవానికి గతేడాది ఆగస్టు నుంచి రాష్ట్రంలో తీవ్ర కరవు ఉన్నా, 466 మండలాల్లో దుర్భిక్షం నెలకొన్నా, వైకాపా సర్కారు నాన్చివేత ధోరణితోనే వ్యవహరించిందన్నారు. ఖరీఫ్ మొదలౌతున్న నేపథ్యంలో పొలాలు దున్ని, సాగుకు సిద్ధమౌతున్న నేపథ్యంలో రబీలో నష్టం ఎలా అంచనా వేస్తారని ప్రశ్నించారు. రబీ కరవు ప్రకటన ఫిబ్రవరి నాటికే చేయాల్సి ఉన్నా, సర్కారు కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఇది వైసీపీ నేతలు, కార్యకర్తల కరవు తీర్చడానికా? నిజంగా నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడానికా? అని ప్రశ్నించారు.

## వైసీపీ పతనాన్ని చూసేందుకు దేశం మొత్తం ఎదురుచూస్తోంది: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, తమ ఐదేళ్ల అమానవీయ, అరాచక, దాష్టీక పాలనతో ఐదు కోట్ల ఆంధ్రులకు నరకం చూపించిన వైసీపీ ప్రభుత్వ పతనాన్ని, ఘోర ఓటమిని చూడటం కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. జూన్ 4 న వెలువడే ఫలితాల్లో వైసీపీకి 175 సీట్లు వస్తాయంటూ వైసీపీ మంత్రులు రోజుకొక్కరు మాట్లాడటంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నిరంకుశ పాలనపై తమ కోపాన్ని ప్రజలు ఓట్ల రూపంలో తీర్చుకున్నారని పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ రెడ్డి దగ్గర నుంచి మంత్రులు, శాసనసభ్యుల వరకు చేస్తున్న గెలుపుజపం మేకపోతు గాంభీర్యమేనన్న విషయం రాష్ట్రంలో ఏ చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. వైసీపీ ఓటమి తప్పదంటూ పూర్తి నైరాశ్యంలో మునిగిపోయిన కార్యకర్తల్లో కాస్త మనో ధైర్యాన్ని నింపేందుకే వైసీపీ నేతలు ఇలా దింపుడుకళ్ళెం ఆశల్ని రేకెత్తిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి పట్టం కట్టేందుకే మొగ్గుచూపారన్నారు. కూటమి గెలుపులో జనసైనికుల పాత్ర కీలకంగా మారిందన్నారు. జనసేనాని ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జనసైనికులు, వీరమహిళలు అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ఎన్నికల సమయంలో అరాచకాలు సృష్టించాలన్న వైసీపీ దుర్మార్గ ఆలోచలకు అడ్డుగోడగా నిలిచింది జనసైనికులేనని వ్యాఖ్యానించారు. కొన్నిచోట్ల కూటమి అభ్యర్థులతో సమన్వయ లోపాలున్నా వాటిని పట్టించుకోకుండా జనసేన ఓట్లు పూర్తిగా కూటమికి బదిలీ అయ్యేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేశాయన్నారు. బీజేపీ, టీడీపీల అనుభవానికి తోడు జనసైనికుల పోరాటపటిమతో కూటమి రికార్డు స్థాయిలో విజయాన్ని సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ జూన్ 4 న విజయోత్సవ సంబరాలకు సిద్ధంగా ఉండాలంటూ ఆళ్ళ హరి పిలుపునిచ్చారు.

## ఘనంగా బాల్యం రాజేష్ జన్మదిన వేడుకలు




శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎనంతరం జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ ని జనసేన పార్టీ తరపున ఘనంగా సత్కరించి, సన్మానించడం జరిగింది. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, వీరమహిళలు, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామస్థులు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, విజ్ఞానాన్ని అందించిన నాకు తల దాచుకునేందుకు ఏర్పాటుచేసిన గూడు నిర్మించి 40 ఏళ్లు దాటింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతోమంది ప్రజాప్రతినిధులు,అధికారులు వచ్చినా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని గొప్పలు చెబుతున్నా అందరికీ విజ్ఞానాన్ని పంచే నా గూడు నిర్మించే విషయంలో ఇందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారయ్యా అంటూ దారిన వచ్చే పోయే వారిని వేడుకునే ఆ విజ్ఞాన భాండాగార దీన గాధ ఒకసారి చూద్దామా.. మునుబోలు గ్రామంలోని ఏసీ సుబ్బారెడ్డి పార్క్ ఆవరణలో గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రంథాలయ భవనం లక్షలాది మందికి విజ్ఞానాన్ని అందించి వానకు ఉరుస్తూ కూలేందుకు సిద్ధంగా ఉంది. భవనం గోడలపై మర్రి చెట్లు ఊడలు దిగి భవనం లోపల వేర్లు కనిపిస్తున్నాయి. లోపలకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితిలో పాఠకులు ఉన్నారు. లక్షలాది రూపాయలు విలువ చేసే పుస్తకాలు ఇక్కడ ఉన్నాయి. గ్రంథాలయ వారోత్సవాల పేరుతో నానా హంగామా సృష్టించే అధికారులు గ్రంథాలయం భవనాన్ని మాత్రం పట్టించుకోరు. గ్రంథాలయానికి వెళ్లినా వెళ్లకపోయినా గ్రామంలో వేల కుటుంబాల నుండి పంచాయతీ వారు మాత్రం గ్రంథాలయ పన్ను వసూలు చేస్తున్నారు. కానీ గ్రంథాలయానికి నూతనభవనం నిర్మించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మనుబోలు గ్రామంలో అనేక ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించకుండానే తాళాలు వేసి నిరుపయోగంగా మారి ఉన్నాయి. కొత్త భవనం నిర్మించకపోయినా వేరే భవనంలోకైనా గ్రంథాలయాన్ని మారిస్తే అక్కడ ఉన్న లక్షలాది రూపాయల విజ్ఞాన సంపదను కాపాడుకోవచ్చు. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రంథాలయానికి నూతన భవనమా లేక వేరే భవనంలో ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 21 మే 2024

RGii Group
98919 98619
LAPTOPS Store
One stop store for all your laptop needs
New stock arrived
16-02-107, 3RD FLOOR S S COLONY, near JNTU METRO STATION, beside HIGHWAY BAR AND RESTURANT, Hyder Nagar, Kukatpally, Hyderabad, Telangana 500072

